# మన విమోచకుడు

హృదయాలను ఖండించి, పాపులు ప్రభువైన యేసు కొరకు మాత్రమే జీవించేలా చేయగల శక్తి క్రీస్తుయొక్క పాపపరిహారం చేసే కథలో ఉంది. ఇంతకంటే ప్రాముఖ్యమైన అంశం మరేముంటుంది?

"పరిహారము"[1] అనే మాటకు దిద్దుబాటు చేయడం, విషయాలను చక్కపరచడం, లేదా తప్పుచేయబడిన వ్యక్తికి శాంతి కలిగించడం, అందువల్ల వేరైన యిరువురు "ఒక్కటవ్వడం." పొట్లాడుకొంటున్న యిద్దరు మనుష్యులను మోషే "సమాధాన పరచ" జూచాడు (అపో. 7:26; ASV). "atonement" అనే పదం అక్షరార్థంగా "at one ment" (ఒక్కటిగా చేయడం); అంటే "ఎగ్రీమెంట్, సమ్మతిపడు, సమాధానపడు" అని అర్థం.

ఒకేసారి ప్రత్యక్షమైన గ్రీకు పదం[2] KJV క్రొత్త నిబంధనలో (రోమా 5:11) ("ఎటోన్ మెంట్") "atonement" కు సమానమైన విలువలను, నాణెములవలె, యిచ్చిపుచ్చుకొనడం అనేది అక్షరార్థం. న్యాయమైన మార్పిడి వ్యత్యాసాలను సరిచేస్తూ, సమాధానపరచడమే పరిహరించడం.

"పరిహారము" (atonement) అని తర్జుమా చేయబడిన హెబ్రీ పదానికి[3] "కప్పుట" అని అక్షరార్థం. నోవహు ఓడపై పూసిన కీలును అది వర్ణిస్తుంది. ఏశావును శాంతిపరచడానికి యాకోబు పంపిన కానుకను అది సూచిస్తుంది: "నేను ముందుగా పంపుచున్న కానుకవలన అతని (ముఖమును కప్పి) సమాధాన పరచిన తరువాత" (ఆది. 32:20). "పాపమును కప్పుట, సంతృప్తిపరచుట, శాంతిపరచుట పరిహారము చేయుట" అని ఆ పదం యొక్క భావమైయుంది.

"పాపము" అనే పదం "గురి తప్పుట" (అంబు విసరుటలోవలె) అనే అర్థమిచ్చు గ్రీకు పదములనుండి[4] వచ్చింది, అంటే, తప్పుటవలన దేవుని యెదుట దోషియైయుండుట అని భావం. దేవుడు పాపమును సహించలేని వాడు గనుక (ద్వితీయో. 32:3, 4; హబక్కూకు 1:13; యోహాను 8:21), పాపులను ఏదెనులోనుండి వెళ్లగొట్టవలసి వచ్చింది. తనను సృజించినవానినుండి దూరమగుట పాపానికి ఫలితమే. పాపము పరలోకములో ప్రవేశించలేదు గనుక (యోహాను 8:21, 24; ప్రకటన 21:27), విశ్వం యొక్క అపాయకరమైన సమస్య సమాధానపరచడం, తృప్తిపరచడం, పాపులు దేవుని దయకు యిప్పుడు పాత్రులగునట్టును, కడకు పరలోకమందు ఆయన సముఖములో నివసించడానికిగాను సమాధాన స్థితికి పునరుద్ధరించడమే.

## విమోచన అవసరం

దేవుని యెదుట పాపం చేసింది కేవలం ఆదాము హవ్వలు మాత్రమే కాదు. ("సకల

దుర్నీతియు పాపము" గనుక; 1 యోహాను 5:17), తన మనస్సును సరిగా ఉపయోగించు కొనగల ప్రతి మనిషి, మరియు మంచి, చెడ్డల వ్యత్యాసం ఎరుగగల ప్రతి వ్యక్తి, నీతియనే గురిని తప్పిపోవడమే జరిగింది. దేవుని ప్రమాణాల విషయంలో ప్రతి ఒక్కరు తప్పిపోయారు (రోమా 3:23). "నాలో పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును?" అనే సవ్వాలు (యోహాను 8:46) ప్రత్యుత్తరం లేకుండ విసరగలవాడు ప్రభువైన యేసు ఒక్కడే.

మానవ పురోభివృద్ధి ఎంతగా ప్రబలినా, " –నా హృదయమును శుద్ధపరచుకొని యున్నాను పాపము పోగొట్టుకొని పవిత్రుడనైతి ననుకొనదగిన వాడెవడు?" (సామెతలు 20:9). అనే మూడు వేల సంవత్సరాలనాటి ప్రశ్నకు లేదనెడి జవాబే కావలసియుంటుంది. ప్రభువైన యేసు తప్ప మరెవ్వడును ఆ క్లెయిమ్ చేయలేదు. పాపముయొక్క సార్వత్రికత పరిమితి పరిహారమనే సిద్ధాంతాన్ని సత్య రాహిత్యంగా చేస్తుంది. సార్వత్రికమైన పాపానికి సార్వత్రికమైన పరిహారమే సరిపోతుంది. దేవుడు పక్షపాతం చూపనట్లయితే (అపొ. 10:34), ఆయన సకల జనులను ప్రేమించినట్టయితే, పాపపరిహారము కొరకైన తన సంకల్పంలో మానవులందరు చేర్చబడియుండాలి.

## విమోచన వ్యక్తిగతమైనది

పాపము వారసత్వంగా పొందేదికాదు సరిగదా, అది బదిలీ చేయబడగలిగేది కూడా కాదు. ప్రతి పాపియు "తన స్వకీయ దురాశలవలన ఈడ్వబడి మరులు కొల్పబడిన" వాడౌతాడు (యాకోబు 1:14).[5] ఈ కారణాన్ని బట్టి, ప్రభువైన యేసు యొక్క పాప పరిహారము ఎంత విశాలమైనదైనా, ప్రతి వ్యక్తియు వ్యక్తిగతంగా పాప పరిహారము యొక్క ఏర్పాటుకు లోబడినప్పుడే అది పని చేస్తుంది. పాపము వ్యక్తిగతమైనది, విమోచనా బలమును అట్టిదే. పాపము వ్యక్తిగతమైనదైనప్పుడు సమాధాన పరచబడడం కూడా వ్యక్తిగతమైనదయ్యే ఉండాలి. వ్యక్తిగతమైన ప్రత్యుత్తరం లేకుండ పాపపరిహారము నిష్ ప్రయోజనమే. తమ బిడ్డలకొరకు తల్లిదండ్రుల యొక్క రెస్పాన్స్, తన స్నేహితునికి బదులు మరియొకడు బాప్తిస్మం పొందడం కుదరని పని (అసాధ్యం). "మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12).

## విమోచన క్రీస్తులో మాత్రమే

పాపమునకు వచ్చు జీతము మరణం మరియు దేవుని సముఖంనుండి బహిష్క రించడమే. పాపాన్ని నిర్లక్ష్యపెట్టి, అవినీతిపరుడైన నరుని పరలోకానికి తీసికొని వెళ్లే దేవుడు నిశ్చయంగా నీతిమంతుడై ఉండనేరడు (ద్వితీయో. 32:1–4). ఏదియెలాగున్నా, దేవుడు నరుని నిరంతరం ప్రేమిస్తూ, వాని రక్షణ విషయమై ఆశ కలిగియున్నాడు (యెహెజ్కేలు 33:11; యోహాను 3:16). దేవుడు నీతిపరుడైయుండి అదే సమయంలో నరుని నీతిమంతునిగా ఎలా తీర్చగలడు? (రోమా 3:25బి, 26 చూడు). ఇది పరలోకము యొక్క సమస్య.

**పితరుల చట్టాన్ని అనుసరించడం చాలదు**

దేవుని చట్టాలు జంతు బలులను ఆజ్ఞాపించాయి, మానవ రక్తాన్ని చిందించ కూడదనియు, లేక ఏ రక్తాన్నీ తినకూడదనియు ఆజ్ఞాపించాయి. పితరులను పరలోకానికి చేర్చే మార్గంలో నిలపడానికి అలాటి చట్టాలు అవసరమయ్యాయి. ఆలాటి ఆచరణలు పాపమునకు ప్రాయశ్చిత్తము కావించగలిగినట్టయితే, పరలోకపు సమస్య తీరిపోయి ఉండేది – కాని అవి పరిష్కారం చేయలేక పోయాయి.

**మోషే నియమావళిని ఆచరించడం చాలదు**

మోషే ధర్మశాస్త్రాన్ని తృణీకరించిన ప్రతివాని మీదను (ద్వితీయో. 27:26; హెబ్రీ. 10:26, 27), అనుసరించని వానిమీదను శాపముంది. దాన్ని నిర్దోషంగా అనుసరించే వారిమీద (లూకా 1:6; ఫిలిప్పీ. 3:6) సహితం, పాపాలు గుర్తించబడ్డాయి, ఎందుకంటే జంతువుల యొక్క రక్తము పాపములను తీసివేయనేరవు (హెబ్రీ. 10:4). "జీవింపచేయ శక్తిగల ధర్మశాస్త్రము ఇయ్యబడియున్న యెడల వాస్తవముగా నీతి ధర్మశాస్త్రమూలముగానే కలుగును" (గలతీ. 3:21) (అంటే ధర్మశాస్త్రానికి అలాటి శక్తి యివ్వబడలేదని స్పష్టమౌతుంది).

**దేవునియందు, క్రీస్తునందు విశ్వాసముంచి విధేయత చూపితేనే చాలదు**

ఆకాశ నక్షత్రములవలె తన సంతతిని విస్తరింపజేస్తాననిన దేవునియందు విశ్వాస ముంచిన ఎనుబది యైదేండ్ల అబ్రాముయొక్క గొప్ప విశ్వాస క్రియ ఉదహరింపబడింది (ఆది. 15:6). అబ్రాహాము యొక్క విశ్వాస క్రియ ప్రశంసించబడి, క్రొత్త నిబంధనలో మనకు మాదిరిగా చూపబడింది (రోమా 4:16–24; గలతీ. 3:16–29). విశ్వాసపు క్రియ (యోహాను 6:29), విధేయత చూపుటయే పాపమునకు పరిహారము కలిగించ గలిగినట్లయితే, పరలోకము యొక్క సమస్య పరిష్కరింపబడేదే. ప్రేమతోకూడిన విశ్వాసము యొక్క విధేయత (రోమా 1:5; గలతీ. 5:6) పరలోకానికి వెళ్లే ప్రతివానికి అవసరమే (ప్రకటన 2:10), కాని నరుడు చేయగలిగినదేదియు వానిని నీతిమంతునిగా తీర్చలేదు. దేవుని వాక్యానికి పరిపూర్ణమైన విధేయత ఎంత అవసరమైయున్నా, మానవ విధేయతయే పరలోకముయొక్క సమస్యకు పరిష్కారము కానేరదు.

**సత్క్రియలు చేయడమే సరిపోదు**

సత్క్రియలు దేవుని దృష్టిలో ప్రశస్తమైనవి అవసరమునైయున్నవి (మత్తయి 25:31–46), కాని మానవ పాపాన్ని అవి పరిహరించలేవు. తన కుమారుడు అవిధేయుడైన ప్రతిసారి తండ్రి తలుపులోనికి ఒక మేకు కొట్టాడు, విధేయుడైన ప్రతిసారి ఆ మేకును ఊడబెరికాడు. దానితో తలుపు రంధ్రాలతో నిండినదై అసహ్యంగా కన్పించింది. విధేయత అవసరమే, గాని అవిధేయతను అది పూడ్చలేదు. అవసరతలోనున్న వారిని ఆదుకొనడంలో వ్యభిచారిణి మంచి పొరుగుగా ఉందునేమోగాని, వ్యభిచారిణి ఎలాగైనా దోషియే. పేదవారికి

డబ్బు సహాయం చేస్తున్నా, దొంగ నేరస్థుడే. ఎక్కువైన శాపానికి ఎక్కువ ప్రార్థన చేయడమనేది తప్పు పద్ధతియై ఉంది. రక్షణ అనేది పాపియొక్క జమ, ఖర్చులు అనే పద్ధతిలో పొందలేం. పరలోకంయొక్క ఘోరమైన సమస్యకు పరిష్కారం అది కాదు.

## నీతిని బదిలీ చేయడం అసాధ్యం

నిరీక్షణలేని, శిక్షావిధికిలోనైన మానవ స్థితికి క్రీస్తుయొక్క నీతిని బదిలీ చేయడమే దేవుడు చిత్రించిన పరిష్కారంగా కొందరు తలంచారు. ఒకవేళ యిదే సాధ్యమై ఉన్నట్టయితే, క్రీస్తుకు ఎన్నడు పరలోకం విడిచిపెట్టవలసిన అవసరం వచ్చేది కాదు. ఎందుకంటే, ఆయన భూమిమీదికి రాకముందే నీతిమంతుడైయున్నాడు కదా.

క్రీస్తు మన నీతికి మూలమైయున్నా (యిర్మీయా 23:6; 1 కొరింథీ. 1:30), మనము ఆయనయందు నీతిగా చేయబడినా (2 కొరింథీ. 5:21), నీతియొక్క స్థితి ఒక వ్యక్తినుండి మరియొక వ్యక్తికి బదిలీ చేయడం (మార్చబడడం) లేదు. క్రీస్తు యొక్క సమాధానపరచు బలి లేకుండ మనం నీతిమంతులుగా తీర్చబడలేం. అయితే అటు లేఖనాలుగాని యిటు తార్కిక వివేచనగాని నీతిగానున్న క్రీస్తుయొక్క స్థితి మనకు వర్తింపజేయబడినట్టు తెలుపవు.

నీతి, సరిగానుండే లక్షణం, దేవుని ప్రకటనవలన ఉండే స్థితియొక్క వాస్తవం, ఇంకొకరియొక్క స్థితి పాపిపై మోపడం కాదు. నీతి అనేది ఒక వ్యక్తినుండి మరియొక వ్యక్తికి బదిలీచేయడమే అని తలచినట్టయితే, తన కుమారుని దక్కించుకోడానికి దేవుడు ఆలోచించి ఉండేవాడే. ఆదాము యొక్క పాపము ఎలా వారసత్వముగా రాదో, అలాగే క్రీస్తు యొక్క నీతి కూడా బదిలీ చేయబడదు. పరలోకము యొక్క పరిష్కారము మరి ఏదో అయ్యుండాలి.

## క్రీస్తును బదులుగానుండ పంపడమే పరిష్కారం

లోకము పుట్టకమునుపు, పరలోకపు కౌన్సిల్లో (ఆలోచనా సభలో 1 పేతురు 1:20; ప్రకటన 13:8 చూడు), ఏ యుగములోనైనా జంతు బలులు మానవ పాపములను తీసివేయడానికి చాలనివిగా తీర్మానించబడింది లేక ప్రకటించబడింది. తాను బలిగాను, బదులుగాను, మరణించునట్టుగా దేవుని అద్వితీయకుమారుడే సశరీరుడుగా వచ్చి మరణించడానికి తనకు తానే యిష్టపడ్డాడు (హెబ్రీ. 10:1–10) “ఇదిగో నీ చిత్తము చేయుటకు నేను వచ్చియున్నాను” అని ఆయన తన తండ్రితో అన్నాడు (7 వ.). బలవంతం ఏమీ లేదన్న విషయాన్ని తండ్రి వివరించాడు. మరియు ఆయన భూమిమీదికి వచ్చిన పిమ్మట తన మనస్సును మార్చుకొనియుంటే, ఆ భయంకరమైన బాధలోగుండ వెళ్లవలసిన అవసరం తనకు ఉండదు. తన కుమారునికి తండ్రి చేసిన వాగ్దానాన్ని ప్రభువైన యేసు భూమిమీద ఉన్నప్పుడు జ్ఞాపకం చేసికున్నాడు (యోహాను 10:17, 18).

తక్కిన మనమందరం ఎలాగో అలాగే యేసు మానవుడుగా ఉన్నాడు. సిలువను గూర్చిన ఆయన భీతిని మనం వివరించవచ్చు మరియు ఎక్కడ ఆయన చనిపోవాలో ఆ పట్టణానికి వెళ్లడానికి ఆయన ఎందుకు “తీర్మానించు”కొనవలసి వచ్చిందో మనం

చూడవచ్చు (లూకా 9:51; 13:33). ఆయన మరణించరాదు అని పేతురు వాదించి నప్పుడు, మరణాన్ని తప్పించుకొనడానికి ఆయన శోధింపబడినప్పుడు, ప్రభువు అతనిని "సాతానా" అని ఎందుకు పిలిచాడో మనం అర్థం చేసికోగలం (మత్తయి 16:21-23). సిలువయొక్క భీతిచే ఆయన ఆత్మ కలత చెందినదానితో మనం దయగా ఆలోచన చేయగలం. ఏదియెలాగున్నా, "తండ్రీ ఈ గడియనుండి నన్ను కాపాడుము" అనడానికి బదులు, "ఇందుకోసమే నేను ఈ గడియకు వచ్చితిని" అని ఆయన తన తీర్మానం చెప్పినందుకు మనం ఆనందిస్తాం (యోహాను 12:27).

కఠోరమైన గెత్సేమనే శోధనలో, మరణించకుండ వెనుకాడవచ్చునని ప్రభువు బాగుగా ఎరుగును. తన్ను విడిపించడానికి వ్యూహముల దూతలను తాను పిలువగలనన్న విషయం ఆయనకు తెలుసు (మత్తయి 26:53 చూడు), కాని ఆయన యిష్టపూర్వకంగా సిలువను నిరాకరించేవాడు కాడు. సిలువయొక్క కష్ట స్థితి అవమానం తొలగింపబడాలని ఆయన గాఢంగా వాంఛించాడు. తప్పించబడాలని ఆయన చెమట గొప్ప రక్త బిందువులవలె కారిపోవునంత ఆసక్తితో ఆయన ప్రార్థించాడు. లోక పాప పరిహారము కొరకు తండ్రి మరి యింకేదైనా మార్గాన్ని ఆలోచింపగలిగితే, కల్వరిలో ఆయన అనుభవింపనున్న శ్రమ తననుండి తొలిగిపోవాలని ప్రభువు కోరుకున్నాడు.

దేవుని బుద్ధి విజ్ఞానముల బాహుళ్యమంతటిలో, సర్వజ్ఞుడైన దేవునికి చాలినదిగా తోచిన వేరే ఏ ఏర్పాటు లేదు. ఏ యితర ఏర్పాటైనా, పరలోకపు పవిత్రమైన మరియు న్యాయమైన దేవుని ప్రమాణం రాజీ పడవలసివస్తుంది. దేవుడు నీతిపరుడై (న్యాయ వంతుడై) ఉండి పాపులను నీతిమంతులుగా తీర్చగలవాడై ఉండడానికి ఏకైక మార్గం, లోకపాపములు మోపబడినప్పుడు యేసు యొక్క ఆత్మ వేదనను చూడాలని ఆయన కోరుకున్నాడు. అప్పుడు పాపులను తమ దోషములనుండి విడిపించడానికి ఘనపరచ బడినట్టు దేవుడు భావించుతాడు (రోమా 3:23-26). కల్వరిలో, "కృపాసత్యములు కలిసికొనినవి నీతి సమాధానములు ఒకదానితో నొకటి ముద్దుపెట్టుకొనినవి" (కీర్తన. 85:10).

## ముగింపు

మనమెంత ధన్యులము! దేవుడు తన విమోచనా సంకల్పాన్ని బయలుపరచుతూ ఉండగా, దేవదూతలు, ప్రవక్తలు, నీతిమంతులు ఏమి జరుగనైయుందో తెలిసికోగోరారు. నియమింపబడిన కాలంవరకు, విమోచనా ఏర్పాటుయొక్క వేదన, ఔన్నత్యాలను గూర్చి ఏ కన్ను చూడలేదు, ఏ చెవి వినలేదు, ఏ హృదయము ఊహించలేదు. రాబోవు మహిమను గూర్చియు ఎవడును ఎరుగలేదు. ఏదియెలాగున్నా, ఒకప్పుడు మర్మముగా ఉన్నది యిప్పుడు బయలు పరచబడింది. వెలుపలికి పిలువబడిన పాపుల గుంపుయొక్క ఆత్మలు శాంతిపరచు క్రీస్తు మరణంవలన పవిత్రపరచబడి సంఘముగా ఉండుటలోని దేవుని యొక్క నానా విధమైన జ్ఞానమును అటు దేవదూతలును యిటు నరులును చూడగలుగు తున్నారు! మతములోని ప్రతి భాగము, క్రొత్తది, పాతది కూడా, సిలువతో ముడివేయ

బడింది. దేవుడు తన సంకల్పాన్ని తలంచినప్పుడు, ఏదియు మరువబడలేదు. యేసును అనగా సిలువ వేయబడిన యేసును తప్ప మరి దేనిని ఎరుగకుందునని దేవుని వర్తమానికుడు తీర్మానించుకున్నప్పుడు ఏదియు విడువబడలేదు (1 కొరింథీ. 2:2 చూడు).

దేవుని సంకల్పాన్ని ప్రోత్సహించిన ప్రేమ, దాన్ని ఆలోచించిన జ్ఞానం, దాన్ని అమలుపరచిన సాహసం, పులకరింపజేసి, హృదయాన్ని కదిలింపజేస్తుంది. పాపములకు దైవికమైన కప్పివేతను దేవుని కృప ఏర్పాటు చేసింది. తన సొంత పాప స్థితిని ఎరుగని, పాప పరిహార విధానంయొక్క మహిమను వెర్రితనంగా ఎంచి నిరాకరించే వారి మానసిక స్థితి బహు దుఃఖకరమైనదై యుంటుంది.

సూచనలు

[1]"శాంతిపరచు" అనే పదానికి "ఒకనియొద్ద, అంగీకరింపబడింది." [2]*Katallage.* [3]*Kippurim* [4]*Hata'* and *hamartano.* [5]రెండు స్వభావాలతో దేవుడు నరుని నిర్మించాడు: (1) మనస్సునందున్న ధర్మశాస్త్రము ననుసరించే అంతరంగ పురుషుడున్నాడు (రోమా 7:23, 24) దేవుని ధర్మశాస్త్రమందు ఆనందించుతూ, దాని స్వభావాన్ని బట్టి నైతిక విషయములలో ఏది రైటో నిర్ణయిస్తుంది (లూకా 12:57; రోమా 2:14; 1 కొరింథీ. 11:14). (2) శరీరమనే బాహ్య పురుషుడున్నాడు (రోమా 7:25) మృగములకంటె మించిన మతమేమీ దానికి ఉండదు. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు (రోమా 8:7) లోబడనేరదు, ఎందుకంటే శరీరానికి రీజన్ ఉండదు. నైతికమైనదియు మంచిదియు దేహంలో నివసించుతుందని ఎదురు చూడకూడదు (రోమా 7:8) లేక నైతిక చెడ్డ అయినా సరే. దానికి దాన్నే విడిచిపెట్టినట్టయితే, శరీరేచ్ఛలకు లోనౌతుంది (ఎఫెసీ. 2:3). మానవునిలోని శరీర భాగము దానంతటదే పాప భూయిష్టమయ్యింది కాదు. అది అవినీతికి సంబంధించింది కాదు. మోరల్స్ అంటే ఏమో దానికి తెలియదు. తన్ను సొంతగా విడిచిపెట్టితే మాత్రం, అది అవినీతికి దారి తీస్తుంది. అయితే అది పాపభరితంగా చేయబడలేదు. దేవుడు చేసినది యావత్తు చాల మంచిది. మన తల్లిదండ్రులు మనలను పాప లోకానికి తీసికొని వస్తారు (కీర్తన. 51:5). ఆంగ్ల భాష మాట్లాడే దేశంలోనికి మన తల్లిదండ్రులు తీసికొని రావచ్చు, కాని భాషను మనం నేర్చుకోవాలి. అలాగే, ఒక వ్యక్తి పాపం చేయ నేర్చుకుంటాడు (అపో. 2:8 చూడు). కీర్తన. 58:3 ఎలాటిదో 51:5 కూడా ఆలాటిదే పద్యానికి సంబంధించిన భాష. పుట్టిన వెంటనే ఎలా మాట్లాడలేమో అలాగే అంత త్వరగా తప్పిపోము; మనం తప్పిపోయే జన్మించలేదనేది వాస్తవం. అప్పుడు మన పాపమే, ఆదాము పాపము కాదు, మనలను దేవునినుండి దూరం చేస్తాయి (యెషయా 59:1–2). తండ్రులు ద్రాక్షా కాయలు తింటే పిల్లల పండ్లు పులియవు (యెహెజ్కేలు 18:2, 3). మన తండ్రులు చేసిన చెడు కార్యాల యొక్క ఫలితాలను మనం అనుభవించవచ్చు (నిర్గమ. 20:5), అయితే వారి దోషాన్ని మనం భరించము (ద్వితీయో. 24:16). మనము నిర్మింపబడినది మొదలుకొని పాపము మనయందు కనబడువరకు పరిపూర్ణులంగా ఉంటాం (యెహెజ్కేలు 28:15). మనుష్యుల అంతరంగంలో జీవాత్మను సృజించినవాడు, మనలను పాపులుగా ప్రారంభించడు (జెకర్యా 12:1). ప్రభువు మాటనుబట్టి పరలోకానికి తగినవారంగా ఆయన మనలను ప్రారంభిస్తాడు (మత్తయి 19:14 చూడు). తమ మనస్సులను ఉపయోగించుకోలేని వారిని తామే పాపము చేసిన వారిని గూర్చి అది చర్చించింది (రోమా 3:9). [6]క్రొత్త నిబంధన ఉపదేశమంతటి దృష్టిలో, దాని సందర్భంయొక్క దృష్టిలో, మృతులయొక్క పునరుత్థానముకొరకు, మృతులకొరకు "బాప్తిస్మం పొందేరని" 1 కొరింథీ. 15:29పై నా అభిప్రాయము.